CS(M) EXAM2012

Serial No. [G–DTN–M–UFMB

TELUGU

Paper – II

(Literature)

Time Allowed : Three Hours | *Maximum Marks : 300*

INSTRUCTIONS

Candidates should attempt questions ***1*** *and* ***5*** *which are compulsory, and any* ***THREE*** *of the remaining questions, selecting at least* ***ONE*** *question from each Section.*

All questions carry equal marks.

Answers must be written in ***Telugu.***

Important : Whenever a Question is being attempted, all its parts/sub-parts must be attempted contiguously. This means that before moving on to the next Question to be attempted, candidates must finish attempting all parts/sub-parts of the previous Question attempted. This is to be strictly followed.

Pages left blank in the answer-book are to be clearly struck out in ink. Any answers that follow pages left blank may not be given credit.

Optional Province · optionalprovince.com

SECTION–A

1. ఈ క్రింది పద్య భాగాలను సూచించిన విధంగా వ్యాఖ్యానించండి:- 12×5=60

(a) క్రింది పద్యాన్ని సామాజిక దృష్టితో వివరించండి :

సుతజల పూరితంబులగు నూతులు నూఱిటికంటే సూనృత వ్రతః యొక బావి మేలు : మరి బావులు నూఱిటికంటె నొక్కస త్క్రతువది మేలు : తత్క్రతు శతంబునకంటె సుతుండు మేలు : తత్సుత శతకంబు కంటె నొక సూనృత వాక్యము మేలు సూడఁగన్.

(b) క్రింది పద్య భాగాన్ని మనస్తత్త్వ దృష్టితో వ్యాఖ్యానించండి :-

సచ్ఛోత్రియులు ననూచానులు సోమపీ
ధులునైన కులము పెద్దలఁదలంచి
రాజమాన్యుఁడు సత్యరతుఁడు వినిర్మలా
చార వంతుఁడునైన జనకుఁదలఁచి
భాగ్య సంపదఁ బుణ్య పతి దేవతలలోన
నెన్నంగఁదగి యెడు నన్నుఁదలఁచి
వేద శాస్త్ర పురాణ విద్యా నిరూఢులై
వాసి కెక్కిన తోడి వారిఁదలచి

చెడ్డ యింటి చెదారమై శివుని కరుణ
నివ్వటిలు నిర్వదేనేండ్ల నిన్నుఁదలఁచి
పదియు నార్వత్సరంబుల భార్యఁదలఁచి
గోర తనములు మానురా! కొడుకుఁగుఱ్ఱ!

ఁఁ2ఁఁ (Contd.)

Optional Province · optionalprovince.com

(c) క్రింది పద్యంలోని నిర్మాణ విశేషాల్ని తెలియజేస్తూ సారాంశాన్ని అందజేయండి :-

మిగుల జగంబు బెగ్గడిల మించెఁ దదుద్ధత వృష్టి
యుద్ధృతం
బగుచు ఘనాఘనౌఘ సముదగ్ర నిరర్గళ ఘర్ఘరార్భటీ
లగన ఘనోచ్చలజ్జల ఝుళం ఝుళ నిర్ఝర జర్జరీభవ
న్నగవిశళచ్ఛిలాగణ ఘణం ఘణ ఘోషణ భీషణంబుగన్

(d) క్రింది పద్యాన్ని నిర్మాణ శిల్ప దృష్టితో వివరించండి:-

"అక్కట లాతులైనఁ బగఱైనను జంపన కోరనేల? యొం
డొక్క తెలుంగు లేదె? యది యొప్పదె? బంధు సుహృజ్జనంబులా
దిక్కున నున్నవారు; గణుతింపక సంపదకై వధించి దూ
ఱెక్కులు దోషమందుటను నీదురవస్థల కోర్వవచ్చునే?"

(e) "ప్రకటానురాగ సంపన్నులేదురు గాని
రమణీయరుక్మ కారకులు గారు
శుభపవిత్రోజ్జ్వల సుత్రధారులు గాని
టక్కరి హాస నాటకులు గారు
ఉభయ సంధ్యాది విధ్యుక్త కర్ములు గాని
చర్చింపఁగా నిశాచరులు గారు
తిలకించి చూడ సద్విజులేదురే కాని
తలఁపఁగఁ బక్షిజాతములు కారు

(Contd.)

Optional Province · optionalprovince.com

బాడబులుగాని యుగ్గిరూపములుగారు
పండితులుగాని విజ్ఞులపగిదిఁగారు
ధీపరులుగాని జాతినించితులుగారు
పరమపావనులాపురి ధరణి సురులు''

2. (a) ''మూలంలో లేని కొన్ని కల్పనలను తెలుగులో కొత్తగా చేసి,
దుష్యంత చరిత్ర కథకు ప్రసన్నతను కలిగించటంతోపాటు
వ్యంగ్యార్థ యోజనంతో వస్తుధ్వనిని నన్నయ
సాధించాడు.''
ఈ వాక్య సారాంశాన్ని సోదాహరణంగా విశ్లేషించండి. 30

(b) తిక్కన తీర్చిన 'శ్రీకృష్ణ రాయబారం'లోని విశిష్టతను భిన్న కోణాలతో విశదం చేయండి. 30

3. (a) ''పాత్ర చిత్రణ ప్రవణమైన, సహజత్వ సాక్షాత్కరణ చరణమైన కవితాసుధ గుణనిధి కథ''-సమన్వయించండి. 30

(b) ''సుగాత్రీ శాలీనుల శృంగారము అపూర్వ కథా సంవిధాన వైచిత్రీ మహనీయమైన శృంగారరస భృంగారము''-విపరించండి. 30

4. (a) మొల్ల రామాయణ రచన నేపథ్యాన్ని, ఆ కవయిత్రి ప్రకటించిన కావ్యరచనా సాధన సామగ్రి సముల్లాస సంపదను సుస్పష్టం చేయండి. 30

∞4∞ (Contd.)

Optional Province · optionalprovince.com

(b) "భక్తి శతకములోనే అంతర్భూతమగుచు భగవన్నుతి యందు ఒక క్రొత్త మార్గమును అవలంబించిన శతకము ఆంధ్ర నాయక శతకము" - వివరించండి. 30

SECTION–B

5. క్రింది కవితా భాగాలను సూచించిన రీతిలో విశ్లేషించండి: 12×5=60

(a) క్రింది కవితా వంక్తులను మనస్తత్త్వ దృష్టితో విశ్లేషించండి:

నా ప్రాణమునకును నీ పొగ మబ్బుల
కేమి సంబంధమో, యేను గూడ
పొగ మబ్బునై కొండచిగురు కోసల పైన
బురుజుల పైనఁ గొమ్మలకుఁబైన
వ్రాలిపోనో, మధ్య వ్రీలిపోనో, నేల
రాలి పోనో, గాలి తేలి పోనొ?
నా యూహ చక్రసుందర పరిభ్రమణమై
ఈ పొగ మబ్బులనే వరించె
ఎన్ని పొగ మబ్బు లెఱుఁగిలే నేను మున్ను
తూర్పు కనుమలు విడుచు నిట్టూర్పు లట్టి
విచటి యీ పొగ మబ్బులే యెడఁదలోని
లలితము మదీయ గీతి నేలా వెలార్చు?

(b) క్రింది కవితను సామాజిక దృష్టితో వ్యాఖ్యానించండి:-

దారి పక్క చెట్టు కింద ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసిల్దొకతె
మూలుగుతూ, ముసురుతున్న ఈగలతో వేగ లేక

Optional Province · optionalprovince.com

పుగ్గు బుట్టపంటి తలా, పుడుతలు తేరిన దేహం
కాంతిలేని గాజు కళ్లు - తన కన్నా శపం నయం
పడిపోయెను జబ్బు చేసి, అడుక్కొనే శక్తి లేదు
రానున్నది చలికాలం, దిక్కులేని దీనురాలు
ఏళ్లు ముదిరి, కీళ్లు కదిలి, బతుకంటే కోర్కెసడలి.
పక్కనున్న బండరాతి పగిదిగనే పడి ఉన్నది
''ఆ అవ్వే మరణిస్తే ఆ పాపం ఎవ్వరి'' దని
వెర్రిగాలి ప్రశ్నిస్తూ వెళిపోయింది?
ఎముక ముక్క కోరుక్కొంటు ఏమీ అనలేదు కుక్క
ఒక ఈగను పడవేసుక తొందరగా తొలగె తొండ
క్రమ్మె చిమ్మ చీకట్లూ, దుమ్ము రేగె సంతలోన
ఇది నా పాపం కాదనె ఎగిరి వచ్చి ఎంగిలాకు.

(c) క్రింది కవితాపంక్తులను కళా సౌందర్య దృష్టితో పరిశీలించండి :-

ఆ నాడు లకుమ నిర్వేణియై ఉన్మత్త
వాణియై గోపితగ్లానియై రూపించె
కురులు విరబోసుకొని శిరసుపై ఒక పూల
చెండు నిడుకొని చంద్రశేఖరుఁడ నేననుసు
అలికమున సింధూర తిలకమ్ము దీర్చి 'ఇది
గో యగ్నినేత్ర'మని రాయనిని బెదరించు
గళమందు కస్తూరికా రేఖలను దిద్ది
కాకోలకంఠ మిదిగో కనుము కనుమనుచు

(Contd.)

Optional Province · optionalprovince.com

తన తనువు నిండ నిలువున గీటు గీసికొని
ఈ వైపు అమృతమును ఆ వైపు విషమునును
లకుమ చేష్టలు రాయనికి వింతగా తోచి
ఇది యేమి అభినయమ్మో ప్రేయసీ యనెను.

(d) క్రింది పద్యాన్ని సామాజిక దృష్టితో విమర్శించండి:-

''ప్రతిమల పెండ్లిసేయుటకు వందలు వేలు
వ్యయించుఁగాని దుఃఖితమతులైన పేదల ఫకీరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్పదీభరతమేదిని మువ్వదిమూడు కోట్ల దే
వతలెగబడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే?''

(e) క్రింది పద్యాన్ని చారిత్రిక దృష్టితో వివరించండి :-

''ఏ రాజు పంచెనో యిచట శౌర్యపు పాయ
సమ్ములు నాగుల చవితి నాళ్ల
యే యెఱ్ఱ సంజలో నెలమి పల్లవరాజ
రమణులు నాళ్లఁబారాణులిడిరో
చిత్రరథస్వామి శ్రీరథోత్సవములోఁ
దెలుగు పిల్లలు కత్తి తిప్పిరెపుడొ
ఏ రెండు జాముల యినుని వేడిమి వచ్చి
కలసి పోయెనొ త్రిలింగ ప్రభువుల
నాజగచ్ఛ్రియసంబులై యలరు తొంటి

(Contd.)

Optional Province · optionalprovince.com

వేంగిరాజుల పాదపవిత్ర చిహ్న
గర్భితమ్మైన యీ భూమి ఖండమందు
నశ్రువులు జార్తు జీవచ్ఛవాంధ్రజనులు.''

6. (a) ఆధునిక సభ్యత, ఆధునిక చింతన ఆధారంగా రూపుదిద్దుకున్న కథలు గురజాడ దిద్దుబాటు, మెటిల్డా, సంస్కర్త హృదయం'' - విశ్లేషించండి. 30

(b) ''అగాధమైన అంతర్ముఖత్వం, అనుభూతి గాఢత, ఉదాత్త భావ సౌకుమార్యం, అక్షర రమ్యత, చక్కని పదచిత్రాల కూర్పు కృష్ణ పక్షంలోని విశిష్టగుణాలు'' - వివరించండి. 30

7. (a) ''జాషువా కవిత్వంలో ఎంత ఆధునికత ఉంది - అభ్యుదయాంశ ఉంది. కొంత సంప్రదాయం ఉన్నా మరెంతో ప్రయోగం ఉంది. ప్రయోజనమూ ఉంది.'' ఈ వాక్యాన్ని సమర్థించండి. 30

(b) తెలుగులో లేఖా సాహిత్యాన్నికున్న ప్రాధాన్యం వివరించి 'శారద లేఖలు'లోని అంశాలను చర్చించండి. 30

8. (a) ''అల్పజీవి అడ్లర్ ఆత్మన్యూనతాభ్రాంతి సిద్ధాంతం ప్రాతిపదికగా గల రచన'' - విశ్లేషించండి. 30

(b) ''సంప్రదాయాల ముసుగులో బతికే మధ్య తరగతి మందభాగ్య జీవితాన్ని యన్.జి.ఓ. నాటకంలో ఆత్రేయ శక్తిమంతంగా చిత్రించారు'' - విశదం చేయండి. 30

ంంశంం

Optional Province · optionalprovince.com